# దల్లాస్‌లో రాజా కృష్ణమూర్తికి ఘనస్వాగతం



ఇంటర్నెట్‌డెస్క్, హైదరాబాద్: అమెరికాలోని దల్లాస్‌కు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయ నాయకులు ఇల్లినాయిస్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి (ఎనిమిదో కాంగ్రెస్‌నల్ డిస్ట్రిక్ట్) రాజా కృష్ణమూర్తికి ఘనస్వాగతం పలికారు. భారత సంతతికి చెందిన కృష్ణమూర్తి ఇల్లినాయిస్‌లో జన్మించారు. ప్రిన్స్‌టన్ యూనివర్శిటీలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. రాజా ప్రచారంలో భాగంగా 30 మంది మద్దతుదారులు, సన్నిహితులతో కలిసి కల్లెవిల్లెలోని సాయి సతీశ్, డా. ప్రశాంతి గణేశ నివాసంలో వారిని కలుసుకున్నారు. దలీప్ సింగ్ సౌంద్, బాబీ జిందల్, డా. అమీ బెర తర్వాత రాజాయే యూఎస్ కాంగ్రెస్‌మ్యాన్‌గా ఎన్నికవుతారని డా. ప్రసాద్ తోటకూర ఆశాభావం వ్యక్తం చేశారు. రాజా తన ప్రచారాన్ని చేయడంలో విజయవంతం అయ్యారని ఎంవీఎల్ ప్రసాద్ కొనియాడారు. రాజా కృష్ణమూర్తికి దల్లాస్‌కి చెందిన డా. ప్రసాద్ తోటకూర, ఎంవీఎల్ ప్రసాద్, పాల్ పాండ్యన్, సీసీ తెరోఫిన్, పియూష్ పటేల్, డా. జై కుమార్, డా. రాజీవ్ పండిటి, రావు కాల్వాల, డా. సీఆర్ రావు, శ్రీధర్ తుమ్మల, మురళి వెన్నం, సాయి సతీశ్, డా. ప్రశాంతి గణేశ, సత్యన్ కల్యాణ్‌దుర్గ్, జాన్, ఆనంద్ దాసరి, అభినవ్, అమిత్ క్రిప్లాని, బాల్కి చెమకూర, మురళి మల్లిన, వేణు, మహేశ్ గూడూరు మద్దతు తెలిపారు.


